# కొత్త పుస్తకాలు

## కన్నీటి గాథ

[రచయిత: శ్రీ వాక్చిరవ కోటేశ్వరరావు. ప్రకాశకులు: శాంతా పబ్లికేషన్స్, బ్రాడీపేట, గుంటూరు. క్రౌన్ 24+70 పేజీలు. వెల: రూ. 2—00.]

కడచిన మే నెల మధ్యలో కనీవినీ ఎరగని తుపాను ఆంధ్రప్రదేశంలోని కొన్ని ప్రాంతాలలో ప్రళయ తాండవం చేసింది. ముఖ్యంగా కోస్తా జిల్లాలు, తెలంగాణ లోని ఖమ్మం జిల్లా గట్టిదెబ్బ తిన్నాయి. కోట్లకొద్దీ ధననష్టం, వేలకొద్దీ ప్రజానాశం కలిగింది. ఈ బీభత్సాన్ని కళ్లారా చూచిన రచయిత హృదయం చలించి ఈ 'కన్నీటిగాథ' ను చెప్పించింది.

ఏ విషయాన్నయినా ఊహించి చెప్పడంకంటే కళ్లారా చూచినదాన్ని వ్రాయడం స్వాభావికంగానూ, మంథంగానూకూడా ఉంటుంది. ఇట్టి విషాద విషయాలను వ్యక్తం చేయడానికి గేయకావ్యాలు ఎంతో అనుకూలాలు. వాటిలోనూ, మాత్రాచ్ఛందస్సులో ప్రాస్తపాదల తోడి నడక హృదయంగమంగా ఉండి పఠితలనూ, శ్రోతలనూ ఆకర్షింప జేస్తుంది. ఈ 'కన్నీటిగాథ' లో సయిని చెప్పినవన్నీ బాగా అనుదిఉన్నాయి. చక్కని గేయరచనల్లో చేయితిరిగిన కోటేశ్వరరావుగారు ఒకనాటి రాత్రి కొన్ని గంటల్లో దీన్ని రచించగలిగారు. పలు సన్నివేశాలు ఆయనకు అత్యల్పకాలంలో దీన్ని పూర్తిచెయ్యడానికి బాగా సహకరించాయి.

తన సర్వస్వాన్నీ, పితరులనూ, భార్యనూ, బిడ్డలనూ వరుణదేవుడికి అప్పగించి, ఏకాకిగా వరదలనుంచి బయటపడిన ఒక అభాగ్యుని ఆత్మకథ ఇది. తాను జీవించి ఉండడానికి కారణాన్ని వివరిస్తూ ఆ వ్యక్తి లోకంలోని దురన్యాయాలనూ, దురాగతాలనూ విమర్శించి, కొందరి సహృదయతనుకూడా మెచ్చుకున్నాడు. చెడుగు ఎక్కువ ఉన్నప్పుడుకూడా ఒక చోట ఒయాసిస్ లాగ మంచి కానరావడం లోకస్వభావం. అది ఇందులో రసవంతంగా వర్ణితమైనది.

ఈ కవికి మంచి భవిష్యత్తు ఉందని ఆర్ద్రుదగారూ, కన్నీటిగాథను చదివి, కన్నీటి కెంత విలువ ఉందో తెలుసుకున్నానని యస్వీ జోగారావుగారూ అభినందించారు.

డాక్టర్ యస్వీ జోగారావుగారి పీఠికా, మాత్రా ఛందస్సును గురించిన శ్రీ కుందుర్తి విపుల సమీక్షా దీనికి అందాన్ని కూరుస్తున్నవి.

దీని రచనలో వ్యావహారిక పదాలు ధారాళంగానే ఉపయోగించబడి ఉన్నాయి. రసవంతంగా ఉండే ఏ పదమయినా వాడదగినదే! కాని 'మంజీర క్రేంకారములు, నయనాంచనములు, ఆటుగ యూగుచు ఇటుగ యూగుచు, రాత్రియంతా, మృత్యుదేవిహేలలే, ప్రపంచము' మొదలైన పదాలు చెవులకు వింతగా వినబడుతున్నాయి. అట్టివి లేకుండా ఉంటే ఇంకా బాగుండేది. జోగారావుగారు చెప్పినట్లు 'ఇంకా చక్కని శైలీలాలిత్యాన్ని సాధించాలన్నా, కావ్యభాష భావకూలంకష కావాలన్నా కవిగా రింకా కొత్త కృషి చేయవలిసి ఉందని పిస్తుంది.

కోటేశ్వరరావుగారి కలంలోంచి ఇంకా చక్కని రచనల వెలువడగలవని ఆశిస్తున్నాను.

—ఆయాస్య

## విజయ తోరణం

[రచన: మల్లంపల్లి సోమశేఖర శర్మ. ప్రచురణ: త్రివేణీ పబ్లిషర్స్, మచిలీపట్నం; మద్రాసు. వెల: రూ. 3—00.]

చరిత్ర పరిశోధనలో అసమాన ఖ్యాతి గడించిన మల్లంపల్లివారు కొన్ని చరిత్రాంశాలను రేడియో ప్రసారానికి అనుకూలంగా నాటకాలుగా రచించారు. ఈ సంపుటిలో అలాటి నాటికలు ఏడున్నాయి.

వీటిలో నాటక లక్షణాలు చాలా తక్కువ. కొన్ని నాటికలు కేవలమూ సంభాషణలే. వాటిలో సంఘటనలు లేవు. 'రాణీ సారంధ' అన్నది అపజయం కాక, దానికి ఈ 'విజయ తోరణం' లో స్థానం లేదేమో. "పేష్వా నారాయణరావు" రఘునాథుడి విజయం అనవచ్చుగాని, ఆ విజయంకోసం అతను కృషి చేయలేదు.

ఈ నాటికలలో మొట్టమొదటిది 'విజయ తోరణం'. ఇందులో తొలిరంగం గౌతమీపుత్ర శాతకర్ణి యవన, శక, పహ్లవులను ఓడించిన ఘట్టం. రెండో రంగం కాకతీయ గణపతిదేవుడి కాంచీపుర విజయం. మూడోది ప్రోలయ, కాపయ నాయకులు ముస్లిములపై సాధించిన విజయం. నాలుగోది కొండవీటి కుమారగిరి రెడ్డి జరిపిన వసంతోత్సవం. అయిదవది శ్రీ కృష్ణదేవరాయల భువన విజయ సదస్సు. ఆరోది తంజావూరులో రఘునాథాభ్యుదయ నాటక ప్రదర్శన.

'అమరావతి' రెండో నాటిక. ఇందులో బుద్ధుడి అస్థికల పంపకం గురించీ, అమరావతీ స్తూపనిర్మాణం గురించీ, హీనయానంకన్న మహాయానం సాధారణ ప్రజల కెలా సన్నిహితమైనదీ మనకు తెలుస్తుంది.

మూడో నాటకం శంకరాచార్య — బౌద్ధాన్ని ప్రతిఘటించిన శంకరుడికి సంబంధించినది. ఇందులో శంకరుడు పరకాయ ప్రవేశం ద్వారా నిగూఢ కామశాస్త్ర విషయాలు గ్రహించి ఉభయ భారతిని ఓడించటం కూడా శంభన్న అనే పాత్రద్వారా చెప్పబడింది. శంకరుడి పరకాయ ప్రవేశమూ, బసవడి మహిమలూ లాంటి వాటికి చరిత్రలో స్థానం ఉండదు. అందుచేత వాటికి సాహిత్యంలో స్థానం ఇవ్వవచ్చుననుకున్నారేమో శర్మగారు!

నాలుగో నాటకం 'నందరాజ్య పతనం'. చాణక్యుడు నందవంశంపై పగపట్టి, గాంధారదేశంవాడూ, కుటిల గోత్రజుడూ అయిన చాణక్యుడు చంద్రగుప్తుడిచేత నందవంశ నిర్మూలన చేయిస్తాడు.

అయిదవది పేష్వా నారాయణరావును సుమేర్‌సింగ్ హత్యచేయటమూ, అతని స్థానంలో రఘునాథరాయలు పీష్వా (పేష్వా) కావటమూనూ. ఈ నాటికలో రఘునాథరాయలు షేక్‌స్పియర్ నాటకంలోని మాక్‌బెత్ లాగా కనబడతాడు. అతని భార్య ఆనందీబాయి లేడీ మాక్‌బెత్!

'రాణీ సారంధ' అనే నాటకంలో బుందేల్ వీరుడైన చంపత్‌రాయ్‌కన్న అతని భార్య సారంధ హెచ్చు పరాక్రమవంతురాలుగా చిత్రించబడింది. మొగలులచేత చిక్కే సమయంలో ఆమె తన భర్తను చంపి, తాను ఆత్మహత్య చేసుకుంటుంది.

చివరి నాటకం 'బసవేశ్వర' వీరశైవులకు బసవేశ్వరుడు పరమేశ్వరావతారమే. ఈ హిందూ సమాజంలో వర్ణవిభేదాలను మతం ద్వారా రూపుమాపటానికి జరిగిన అసంఖ్యాకమైన ప్రయత్నాలలో బసవేశ్వరుడిదీ ఒకటి. అయితే అతను బిజ్జలుడి మంత్రిగా ఉంటూ ఈ పని చేయాలంటే రాజకీయ వ్యవస్థకూ, మతానికీ వైరుధ్యం తల ఎత్తక తప్పదు. అందుకే బిజ్జలరాజ తల ఎగిరిపోతుంది. అయితేనేం? మన కింకా వర్ణ వ్యవస్థ పోలేదు. బసవేశ్వరుడిది కూడా అపజయమే మరి కోవాలి!

— కొ. కు.

## స్వీకారం

**ధ్వని** (కవితా సంకలనం) ప్రచురణ: నాగార్జున కళాకేంద్రం, విజయవాడ—1. మూల్యం: అమూల్యం.

* * *

**శ్రీ సత్యనారాయణ శతకము**

రచన: గాడేపల్లి సోమసుందరశాస్త్రి. ప్రచురణ: పద్మశ్రీ అండ్ కో, చిత్తూరు. వెల: 70 పైసలు.

* * *

**విజయ జ్యోతి** నాగార్జున సాహిత్య సమాఖ్య, మాచర్ల, తృతీయ వార్షిక సంచిక.

* * *

**ఏది ధర్మం: ఏది న్యాయం** (నాటకం)

రచన: జి. ఎల్. సత్యబాబు, శ్రీ సత్య సాయిబాబా పేపర్ మిల్స్, తెనాలి—2. వెల: రూ. 3—00.

* * *

**బావి పౌరులు** (బాలగేయాలు) రచన: కపుల ఆంజనేయశర్మ. ప్రచురణ: రామా బాలానంద సంఘం, అనకాపల్లి. వెల: రూ. 1—25.

Printed and Published on behalf of Andhra Prabha Private Ltd., by M. KRISHNASWAMI, B.A., B.L. at the Dinamani Press, Express Estates, Madras-2. Editor: P. NAGESWARARAO.